# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :301 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: ఆదివారం 04-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## విదేశీ విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట

న్యూఢిల్లీ, విదేశాల్లో చదువుకునే భారత విద్యార్థుల సంక్షేమానికే ప్రాధాన్యతనిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. విదేశీ యూనివర్సిటీల్లో చదువుకునే భారత విద్యార్థులను సమీప భారత ఎంబసీలు, కాన్సులేట్లలో రిజిస్టర్ చేసుకోవాలని కోరుతున్నామని కేంద్రం వెల్లడించింది. రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులతో నిత్యం భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు జరుపుతోంది. యూనివర్సిటీలను, అక్కడి భారతీయ సమూహాలను ఏంబసీ ఉన్నతాధికారులు తరచుగా కలుస్తున్నారని కేంద్రం తెలిపింది. పార్లమెంటులో తెలుగుదేశం పార్టీ ఎంపీ గల్లా జయదేవ్ ప్రశ్నకు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా.సుబ్రహ్మణ్యం జైశంకర్ సమాధానమిస్తూ.. విదేశాల్లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని కేంద్రం వెల్లడించింది. వివిధ మార్గాల్లో తమ సమస్యలు చెప్పుకునేందుకు ఎంఏడీఏడీ పోర్టర్ ఏర్పాటు చేశామని తెలిపింది. ఫోన్ కాల్, ఈ-మెయిల్, సోషల్ మీడియా, నేరుగా వాక్-ఇన్ విధానాల్లో విద్యార్థులు సంప్రదించే వెసులుబాటు ఉంటుందని వెల్లడించింది.

## గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను పిలిస్తే నల్ల బెలూన్లు ఎగరేస్తాం..



హైదరాబాద్,రూ.500లకే గ్యాస్ పథకం ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంకాగాంధీని ఆహ్వానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రియాంకా గాంధీని ఏ హెూదాలో ఆహ్వానిస్తారని ఆమె ప్రశ్నించారు. శనివారం కవిత మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తే నల్ల బెలూన్లు ఎగరేస్తామని స్పష్టం చేశారు.ఇంద్రవెల్లిలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని ఎమ్మెల్సీ కవిత ఎంపికయ్యారు. అమర వీరులకు కూడా కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంద్రవెల్లిలో ఉదయం ప్రభుత్వ కార్యక్రమం జరిగితే సాయంత్రం పార్టీ సభ నిర్వహించారని చెప్పారు. ఇదంతా ప్రజాధనం దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో జరిగిన సభ ఖర్చెంత? అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి చార్టర్డ్ ఫ్లైట్‌లో ఢిల్లీకి వెళుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనల ఖర్చు ఎంత?' అని ప్రశ్నించారు.తనకు కాన్వాయ్ అక్కర్లేదని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన కాన్వాయ్ హైదరాబాద్ నగరంలో వెళుతుంటే ట్రాఫిక్ జామ్ అవుతున్నదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. 'మేం పాలనను వికేంద్రీకరించాలని కోరుకున్నాం. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో కేంద్రీకరణ కోరుకుంటున్నది. ప్రజా దర్బార్ ఒక రోజు మురిపమే. సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజే ప్రజా దర్బార్‌కు వచ్చారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పిన బాటనే కోరుకుంటున్నారు' అని అన్నారు.ప్రతి రోజూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఏడ్చే సీఎం రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో 22 కుటుంబాలకు పార్టీ టికెట్లు ఇచ్చారు. అటువంటప్పు కాంగ్రెస్ పార్టీది కుటుంబ పాలన కాదా?అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ఎన్నికల్లో హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి 'యూటర్న్ సీఎం' అని రాష్ట్ర ప్రజలంతా అంటున్నారని అన్నారు. ప్రభుత్వ హామీలపై 100 రోజుల తర్వాత ప్రజా క్షేత్రంలో ఖచ్చితంగా నిలదీస్తాం అని స్పష్టం చేశారు.

## అద్వానీకి భారతరత్న.. ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,మాజీ ఉప ప్రధాని, బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న (భారతరత్న) వరించింది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం ఉదయం ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్- వేదికగా ఏర్పాటు చేయబడింది.అద్వానీకి భారతరత్న దక్కడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా దేశానికి అద్వానీ చేసిన సేవలను కొనియాడారు. అద్వానీ గొప్ప రాజనీతిజ్ఞుడని.. దేశాభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమైందని ప్రశంసించారు. ఈ మేరకు అత్యున్నత పురస్కారం దక్కింది గానూ అద్వానీకి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ట్వీట్‌లో పేర్కొన్నారు.

అద్వానీ రాజకీయ ప్రస్థానం..

అద్వానీ 1927లో కరాచీలో జన్మించారు. విభజన సమయంలో భారతదేశానికి వలసవచ్చి బొంబాయిలో స్థిరపడ్డారు. అక్కడే కళాశాల విద్యను పూర్తి చేశారు. 14 ఏళ్ల వసులోనే ఆర్ఎస్ఎస్‌లో (1941లో) చేరి రాజస్థాన్ ప్రచారక్‌గా పనిచేశారు. ఆ తర్వాత 1951లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన భారతీయ జనసంఘ్‌లో సభ్యుడిగా చేరారు. పార్లమెంటరీ ఇన్‌ఛార్జ్, జనరల్ సెక్రటరీ, ఢిల్లీ యూనిట్ అధ్యక్షుడు సహా పలు పాత్రలను నిర్వహించారు. 1966లో జరిగిన ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. ఆ తర్వాతి ఏడాది అంటే 1967లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1970 వరకూ ఆర్ఎస్ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా పనిచేశారు. ఇక 1970లో అద్వానీ తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1989 వరకూ నాలుగు పర్యారాలయు రాజ్యసభ సభ్యుడిగానే కొనసాగారు. 1989లో తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఉభయ సభలో ప్రతిపక్ష నేతగానూ పనిచేశారు. 1998 - 2004 మధ్య హెూం వ్యవహారాల మంత్రిగా, 2002 - 2004 వరకు ప్రధాన మంత్రిగా పనిచేశారు. ఇక 2015లో అద్వానీ భారతదేశంలో రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మవిభూషణ్‌ను అందుకున్నారు.

## రూటు మార్చిన రేవంత్..
## లోక్ సభ ఎన్నికల్లో కాంగి'రేస్'ఖాయం!

హైదరాబాద్,రేవంత్ రెడ్డి.. ఈ పేరు వినగానే తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు టక్కున గుర్తుకొచ్చేది దూకుడు స్వభావం.. రాజకీయాల్లో దూకుడుగా ముందుకెళ్తూ ప్రత్యర్థులను రేవంత్ ఉక్కిరిబిక్కిరి చేస్తూ రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య కాంగ్రెస్ హైకమాండ్‌ను మెప్పించి, తెలంగాణ ప్రజల ఆశీర్వాదం పొంది సీఎం పీఠాన్ని అదిరోహించారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. రేవంత్ సీఎం అయ్యాక కొంచెం దూకుడు తగ్గించినట్లు కనిపించింది.. ఇదేమని రేవంత్ రెడ్డిని ఓ టీవీ చానెల్ ఇంటర్వ్యూలో అడిగితే.. సీఎం ముందుకు పదవి అనేది హూందాతో సాగింది.. రేవంత్ సీఎం అయిన తరువాత ప్రత్యర్థులు కాస్త హుషారైయ్యారు. రేవంత్ ఇక దూకుడుగా వ్యవహరించరు, మనం ఏమన్నా పడుతూ.. తలదించుకుంటూ పోతరులే అనుకున్నారేమో.. ప్రభుత్వాన్ని ఆరు నెలల్లో పడగొడతాం.. తరువాత మళ్లీ బీఆర్ ఎస్ దే అధికారం అంటూ కొందరు బీఆర్ ఎస్టల ఎమ్మెల్యేలు. చేస్తున్నారు. ప్రతిగా కాంగ్రెస్ నుంచి స్ట్రాంగ్ కౌంటర్ రాకపోవడంతో కొంత కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వబోయే సరికి కాంగ్రెస్ శ్రేణులు నిరాశకు గురవుతున్నారు. నిజంగానే ఆరు నెలలు , ఏడాదిలో ప్రభుత్వం కూలిపోతుందేమో.. ఎందుకొచ్చింది గొడవ కాంగ్రెస్ శ్రేణుల్లో నిరుత్సాహాన్ని గమనించిన సీఎం రేవంత్ రెడ్డి. తన అసలైన దూకుడు స్వభావాన్ని బయటకు తీసుకొచ్చారు. సీఎం పదవి అనేది హూందాతనంతో కూడుకున్నదే.. కానీ, ఆ పదవే మనల్ని నమ్ముకున్న వాళ్లను నిరుత్సాహ పరిచేలా ఉండడంతో ఆయన జూలు విదిల్చారు. అసలే కార్యకర్తలంటే ప్రాణమిచ్చే రేవంత్ రెడ్డి.. వాళ్లు నిరాశలో ఉంటే ఊరుకుంటారా? సీఎంగా హుందాగా ఉంటూనే పీసీపీ అధ్యక్షుడిగా.. తమ మాటల పదును చూపిస్తున్నారు. అలా చూపించడానికి ఇంద్రవెల్లి గడ్డను వేదికగా చేసుకున్నారు. మూడు నెలల్లో .. ఆరె నెలల్లో కేసీఆర్ ముఖ్య మంత్రి అయితడు.. నీ అయ్య ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతాం అని మాట్లాడితే.. మీ ఊళ్లో యాపచెట్టుకు కోదండం



వేసి కొట్టండి.. ఇది ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం.. ఇది ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం.. ఇది ప్రజ ప్రభుత్వం అంటూ రేవంత్ రెడ్డి పిలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్‌కి పిలుపునిచ్చింది. లక్షకోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని కేసీఆర్ అనుకుంటున్నారు. ని అంటే పళ్లు రాలగొడతాం అంటూ.. బీఆర్ఎస్ కు గట్టి రిటార్డ్ ఇచ్చారు రేవంత్ రెడ్డి. ఇన్నాళ్లు కొంత నిరాశతో ఉన్నకాంగ్రెస్ శ్రేణులు రేవంత్ తన సహజ దూకుడు ప్రదర్శించడంతో హురారయ్యారు. రేవంత్ ఉ ండగా.. ఎవడొస్తడు మన ప్రభుత్వాన్ని కూల్చేందుకు అన్నట్లుగా రేవంత్ ప్రసంగం.. కాంగ్రెస్ శ్రేణుల్లో ధైర్యాన్ని నింపింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటి నుంచి మూడు నెలలు.. ఆరు నెలలు.. మహాఅంటే సంవత్సరంలో కూలిపోవటం ఖాయమని ప్రచారం చేస్తున్న బీఆర్ ఎస్ నేత ఇంద్రవెల్లిలో రేవంత్ ప్రసంగం ఒక స్ట్రాంగ్ హెచ్చరిక చేసింది. ఇంద్రవెల్లిలో రేవంత్ మాట్లాడారు. కాంగ్రెస్ శ్రేణులు

## మాల్దీవుల నుంచి భారత సైన్యం వెనక్కి...



మాల్దీవుల్లో భారత సైన్యం ఉపసంహరణకు సంబంధించి ఇరు దేశాలు ఓ అంగికారానికి వచ్చాయి. మాల్దీవుల్లో భారత వాయుసేన కార్యకలాపాలు కొనసాగేలా పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం ప్రయత్నించేందుకు అంగీకరించాయి. మాల్దీవుల్లోని మూడు వాయుస్థావరాల్లో భారత సైనిక బలగాల స్థానంలో పౌర సిబ్బందిని నియమించేందుకు భారత్ అంగీకరించిందని మాల్దీవులు విదేశాంగ శాఖ ప్రకటించింది.మే 10లోపు సైనిక సిబ్బందిని వెనక్కు పిలిపించుకునేందుకు భారత్ అంగీకరించినట్టు తెలిపింది. ప్రస్తుతం మాల్దీవుల్లో 80 మంది భారత సైనిక సిబ్బంది ఉన్నారు. అడ్వాన్స్ లైట్ హెలికాప్టర్లు, ఒక సైనిక విమానం సాయంతో గత కొన్నేళ్లుగా పలు మానవతా మిషన్లు, ఇతర అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు.మాల్దీవుల్లో చైనా అనుకూల నేత ముహమ్మద్ ముయిజ్జు అధ్యక్షుడయ్యాక తమ దేశం నుంచి సైనిక దళాలను మార్చ్ 15లోగా ఉపసంహరించుకోవాలని భారత్‌ను కోరారు. ఆ తరువాత ఇరు దేశాల మధ్య న్యూఢిల్లీ వేదికగా జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో అంగీకారం కుదిరింది.మార్చ్ 10 కల్లా మాల్దీవుల్లోని ఓ వాయుసేన స్థావరంలో భారత్ సైనిక సిబ్బంది స్థానంలో పౌర సిబ్బందిని పంపేందుకు భారత్ అంగీకరించింది. మే కల్లా ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేసేందుకు భారత్ సంసిద్ధత వ్యక్తం చేసింది అయితే, ఇటీవల భారత్ సైన్యాలను ఉ పసంహరించుకోవాలన్న మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు చైనా సైనిక నావను కూడా తమ పోర్టులో ఆగేందుకు అనుమతించారు. మరోవైపు, ఈ దౌత్యవివాదాన్ని అవకాశంగా తీసుకున్న పాకిస్థాన్ మాలేకు సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. స్వయంగా ఆర్థికకష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న దాయాది దేశం మాల్దీవులకు ఆర్థిక సాయం చేసేందుకు రెడీ అయ్యింది.

## కాంగ్రెస్ ఎంపీ దరఖాస్తులకు పెరిగిన డిమాండ్..
## మల్కాజ్‌గిరికి భారీ పోటీ

హైదరాబాద్,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక.. పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్కొక్క హామీని దశలవారిగా అమలు చేస్తూ వస్తోంది. త్వరలోనే లోక్ సభ ఎన్నికలు జరగనుండటంతో.. కాంగ్రెస్ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు నేతలు ఆసక్తి చూపుతున్నారు. ఎంపీ సీటు కోసం.. పక్క పార్టీని వీడి మరీ హస్తం గూటికి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ దరఖాస్తులకు భారీగా డిమాండ్ పెరిగింది. కాంగ్రెస్ తరుపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు భారీగా దరఖాస్తులు అందుతున్నాయి.శు క్రవారం ఒక్కరోజే భారీగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో మొత్తంగా ఇప్పటివరకు 140 మంది పోటీకి దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్‌రావు, సినీ నటుడు బండ్ల గణేష్ అప్లికేషన్లు ఆసక్తిగా మారాయి. సికింద్రాబాద్, ఖమ్మం పార్లమెంట్‌కు గడల శ్రీనివాస్‌రావు దరఖాస్తు చేసుకున్నారు. మల్కాజ్‌గిరి ఎంపీ స్థానానికి.. బండ్ల గణేష్ అప్లై చేసుకోగా.. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌కు %ణ+ూ% కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న.. డుంగ్రోత్ నాగరాజు దరఖాస్తు చేసుకున్నారు.మరోవైపు ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి బరిలో నిలిచేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఈ రోజు టికెట్ కోసం దరఖాస్తు చేసుకోనున్నారు. ఆమె ఈ రోజు 500 కార్లతో ఖమ్మం నుంచి హైదరాబాద్ గాంధీ భవన్ కు ర్యాలీ నిర్వహించనున్నారు.మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వరంగల్, పెద్దపల్లి.. నియోజకవర్గాల నుంచి భారీగా దరఖాస్తులు అందాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికలకు కూడా అదే దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే అభ్యర్థుల వేట కోసం ప్రయత్నిస్తున్న టీ కాంగ్రెస్.. దరఖాస్తులను అందుబాటులో ఉ ంచింది. కాంగ్రెస్ నుంచి అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు ఆశావహులు పోటీ పడుతున్నారు. ఈ రోజుతో దరఖాస్తు గడువు ముగుస్తున్న వేళ.. ఆశావహులు స్పీడ్ పెంచారు. ఇప్పటికే 140 మంది కాంగ్రెస్ నుంచి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ రోజు మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉ ంది.చిత్రమేమిటంటే.. కాంగ్రెస్ నుంచి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉ ండడంతో పలువురు ఇతర పార్టీల నేతలు కూడా కాంగ్రెస్ టికెట్ల కోసం పోటీ



పడుతున్నారు. ముఖ్యంగా మల్కాజిగిరి లాంటి అతి పెద్ద నియోజకవర్గానికి తీవ్రమైన పోటీ నెలకొంది. ఇప్పటికే స్టార్ ప్రొడ్యూసర్ బండ్ల గణేష్ మల్కాజిగిరి ఎంపీ స్థానం కోసం దరఖాస్తు చేసుకున్నారు. కపిలవై దిలీప్ కూడా ఈ స్థానం నుంచే ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మరోవైపు మర్రిజనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరితే అదే నియోజకవర్గం నుంచి ఎంపీ టికెట్ అడిగే అవకాశం ఉంది. అదే జరిగితే టి-కాంగ్రెస్ అధిష్టానం ఈ ముగ్గురిలో ఎవరికి మల్కాజ్ గిరి ఎంపీ టికెట్ కేటాయిస్తుందో చూడాలి.

## మెజిస్ట్రేట్ ప్రాణాలకే జగన్ పాలనలో దిక్కులేదు..అచ్చెన్నాయుడు



మంగళగిరి: ముఖ్యమంత్రి జగన్ కు తన భద్రతపైనే తప్ప శాంతిభద్రతలపై శ్రద్ధ లేదని టీడీపీ ఏపీ చీఫ్ కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. తహశీల్దార్ రమణయ్య హత్యపై ఆయన స్పందిస్తూ,ఈ హత్యతో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని తేటతెల్లమైందన్నారు.మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, విశాఖ జిల్లా కొమ్మాదిలో తహశీల్దార్ ఇంట్లోకి వెళ్లి మరీ ఆయనను చంపేశారని చెప్పారు. మండల మేజిస్ట్రేట్ కే ఈ దుర్గతి పడితే సామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రశాంతతకు నిలయమైన ఉత్తరాంధ్రలో గతంలో ఎన్నడూ ఇలాంటి దారుణం జరగలేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 'రాష్ట్రమంతా రాజారెడ్డి రాజ్యాంగం, పులివెందుల పంచాగం' అమలవుతోందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. తహసీల్దార్ రమణయ్య హత్యపై వెంటనే విచారణ జరిపించి, దోషులను పట్టుకుని శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐదేళ్లలో భూకబ్జాలు, ఆస్తుల విధ్వంసం, కమీషన్లు, సెటిల్ మెంట్లకు అడ్డాగా విశాఖను మార్చేశారని అచ్చెన్నాయుడు వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వైసీపీ పాలనలో ప్రజలు, అధికారులపై బెదిరింపులు, దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, హత్యాయత్నాలు, శిరోముండనాలు నిత్యకృత్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల అవినీతి, అరాచకాలకు అడ్డుతగిలిన అధికారులను వేధింపులకు గురిచేస్తున్నారని, కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయ ఉద్యోగులపై వైసీపీ నాయకులు, వాలంటీర్ల దాడులు, దౌర్జన్యాలకు లెక్కేలేదని విచారం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజల ఆస్తులకే కాదు, వారి ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. రాష్ట్రంలో ఇంతటి ఘోరాలు నేరాలు జరుగుతుంటే హెూంమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడం, వేధించడానికి మాత్రమే పోలీసులను ఉపయోగిం చుకుంటున్నారని సీఎం జగన్ పై అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు.

### అన్యమతస్థులకు ఎలా ప్రవేశం కల్పిస్తారు

తిరుమల,అన్యమతస్థులను శ్రీవారి సేవకు అనుమతించే అంశాన్ని పరిలిస్తామంటూ టీటీడీ ఈవో ధర్మారెడ్డి చేసిన ప్రకటనపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీ ఈవోపై ÷ర్ అయ్యారు. అన్యమతస్థులను శ్రీవారి సేవకు అనుమతించే అంశాన్ని పరిలిస్తామని ఈవో ధర్మారెడ్డి ప్రకటించడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అన్యమతస్థుల సేవలను వినియోగించుకుంటామని ధర్మారెడ్డి ఏ హోదాలో ప్రకటిస్తారని ప్రశ్నించారు.

### సైబర్ నేరాల్లో ఉన్నత విద్యావంతులు

హైదరాబాద్, సైబర్ నేరాల కట్టడికి సైబర్ క్రైమ్ బ్యూరో ఎంతో కృషి చేస్తోందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతిరోజు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో చాలా సైబర్ నేరాలు నమోదు అవుతున్నాయని చెప్పారు. సైబర్ నేరాల్లో రికవరీ అనేది బాధితులు ఫిర్యాదు చేసే సమయాన్ని బట్టి ఉ ంటుందని.. ఎక్కువగా ఉన్నత చదువులు చదివిన వారు, మధ్య తరగతి వారే నేరాల బారిన పడుతున్నారని వివరించారు. నేరాలు జరిగినప్పుడు స్పందించడం కంటే ముందుగానే అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని కొత్తకోట శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కొరియర్ నేరాలు క్రమంగా పెరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో ముందుగా భయాన్ని నింపి సైబర్ నేరగాళ్లు చోరీ చేస్తున్నారని వివరించారు.

## సంపాదకీయం

ఆదివారం 04-02-2024

# అభివృద్ధి అన్నది.. ఓ అందమైన అబద్దం !

గతంలో భారత్ వెలిగి పోతోతందంటూ బిజెపి నేతృత్వంలోని అటల్ ప్రధానిగా ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొట్టింది. ఆ తరవాత ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలయ్యింది. తరవాత పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారం లోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. భారత్ వెలిగిపోలేదు..దేశం అభివృద్ధిలో ముందుకు సాగడం లేదు. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని నిర్మలా సీతారామన్ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి


# గమ్యం లేని మోడీ హామీల నావ



న్యూఢిల్లీ,ప్రధాని నరేంద్ర మోడీ గత పదేళ్ళలో 142 పథకాలను ప్రకటించారు. మోడీపై ఆరాధనను పెంచడానికి ఏదో ఒక పథకాన్ని ప్రకటిస్తూనే ఉన్నారు. ఈ కార్యక్రమాలకు లెక్కే లేదు. 'వికసిత్ భారత్', 'సంకల్ప్ యాత్ర' పేరుతో దేశంలోని రెండున్నర లక్షల పంచాయతీలను చుట్టి రావడానికి అత్యాధునికమైన 1500 వాహనాలను సిద్ధం చేశారు. ఈ వాహనాల్లో మోడీని కీర్తిస్తూ పాటలు, ఉపన్యాసాలు. భూమిపైన ఏం జరుగుతోందో శాటలైట్ ద్వారా పర్యవేక్షించడానికి జిపిఎస్ లు, డ్రోన్‌లతో సీనియర్ అధికారుల పర్యవేక్షణ జరిగింది. ఈ కార్యక్రమానికి 'మోడీ హామీల వాహనం' అన్న పేరు పెట్టారు. ఇందులో మోడీపైన మొత్తం వ్యక్తిగత ప్రచారమే. వాహనం పైన 'భారత ప్రభుత్వం' అని కాకుండా, 'మోడీ ప్రభుత్వం' అని ఎందుకు రాశారని చాలా చోట్ల ప్రజలు ప్రశ్నించారు. అహ్మదాబాద్, నాసిక్, సతారా, జల్‌నా, పర్‌బని, అకోల, హింగోలి, నాందేడ్, రత్నగిరి, బుల్‌ధన్ వంటి ప్రాంతాల్లో ప్రజలు నిరసన తెలిపారు. మోడీ వాహనం పైన బిజెపి చిహ్నం 'కమలం' ఉండడాన్ని వారు ప్రశ్నించారు.దీనికి సాక్ష్యంగా ప్రజలు కొన్ని వీడియోలను ప్రదర్శించారు.మోడీ ప్రచారానికి ప్రభుత్వ నిధులు వాడడం పైన ఢిల్లీలోని ఏడుచోట్ల అభ్యంతరం తెలిపారు. 1.'ప్రజలు మోడీ హామీలను నమ్ముతున్నారు.ఎందుకంటే మిగతా పార్టీలు తప్పుడు హామీలు ఇస్తున్నాయి కనుక' అని మోడీ అన్నారు. 2. 'నా పట్టుదలకు, నా అంకిత భావానికి, నేను కష్టపడి పని చేయడానికి ప్రతిరూపాలే నా హామీలు' అని మోడీ తనను తాను కీర్తించుకున్నారు. 3.'ఎక్కడైతే నమ్మకాలు సడలిపోతాయో, అక్కడే మోడీ హామీలు మొదలవుతాయి' అని మోడీ మరొకమాట. 4. 'మోడీ హామీలు అంటే, మోడీ మాత్రమే నెరవేర్చగలుగుతారు అని ప్రజలు విశ్వసిస్తున్నారు' అని మోడీ తనను తాను కీర్తించుకున్నారు. 5. 'మోడీ హామీలు ఘనంగా విజయవంతమయ్యాయి' అని వారణాసిలో మోడీ ప్రకటించుకున్నారు. 6. త్రిశూర్‌లో జరిగిన ప్రదర్శనలో మోడీ మాట్లాడిన 19 నిమిషాల్లో తన హామీలను మోడీ 18 సార్లు పునఃస్మరణ చేశారు.గత పదేళ్ళుగా ఆయన ఎన్ని పథకాలు ప్రకటించారో ఎవరికీ తెలియదు. ఈ రచయిత 142 పతకాలని లెక్కకట్టారు. అధికారిక లెక్కల ప్రకారం 201516 మధ్య 40 పథకాలను ప్రకటించారు. ప్రధాన మంత్రి పేరుతో ప్రధాన మంత్రి కిసాన్, ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన లాగా కనీసం 20 పథకాలను ప్రకటించారు.మోడీకి అత్యంత ఇష్టమైన 'అమృత్' అన్న పేరుతో 'అమృత్ కాల్', 'అమృత్ భారత్ రైళ్ళు' అనే పథకాలున్నాయి. మోడీ పథకాలను అంచనా వేయడానికి అధికారికి లెక్కలు లేవు. తమపై అంచనాలను పెంచుకోవడానికి ప్రధాని, వారి మంత్రివర్గ సహచరులు చెప్పేవన్నీ నిరాధారాలే. ప్రధాన స్రవంతిలోని పత్రికారంగమంతా 2017 18 నుంచి విమర్శనాత్మకమైన వార్తలను, కథనాలను రాయడం నిలిపివేసింది. మోడీ 'హామీల' అమలు, వాటి మంచి చెడులు ఎక్కడా పరిశీలించలేదు. మోడీకి ఇష్టమైన గంగానదిని శుద్ధి చేసే పథకం పేరును 2014లో 'నమామి గంగ'గా మార్చారు. ఇరవై వేల కోట్ల రూపాయల ఈ పథకంలో 2021 నివేదిక ప్రకారం కేవలం 20% మాత్రమే పూడిక తీసే పని జరిగింది. గంగా నదిని శుభ్రంచేసే జాతీయమిషన్ అంచనా ప్రకారం 2026 నాటికి గానీ 7వేల లీటర్ల మురుగును తొలగించలేరు. పదేళ్ళు అధికారంలో ఉన్నప్పటికీ ప్రధాని మానస పుత్రికైన ఈ పథకం అదృష్టం ఇలా ఉంది. వంద స్మార్ట్ సిటీలను రూపొందిస్తామని 2015 జూన్‌లో మోడీ ప్రకటించారు. నాలుగు లక్షల కోట్లరూపాయల పైనే ఉన్న ఈ కాంట్రాక్టును అమెరికా, ఫ్రాన్స్, చైనా వంటి 14దేశాలు దక్కించుకున్నాయి.ఫ్రాన్స్‌కు చెందిన టేలెస్, అమెరికాకు చెందిన ఐబిఎం, సిస్కో సిస్టమ్‌సు సంప్రదింపులు మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు 18 మిలియన్ డాలర్ల డిజిటల్ ప్రాజెక్ట్. ఈ కంపెనీలకు భూమి, కూలీలు చవకగా లభించాయి. ఈ ప్రాజెక్టుకు రుణాలివ్వడానికి ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ సిద్ధమయ్యాయి. పిడబ్ల్యుసి, మెక్ కిన్‌సే, లీ అసోసియేట్స్, బోస్చ్ వంటి న్యాయనిర్ణేతల కూటమి సంప్రదింపుల సంస్థలుగా వ్యవహరిస్తున్నట్టు పత్రికలు రాశాయి. తరువాత దీనిపైన అంతా మౌనం వహించారు. కలల నగర ప్రాజెక్టు కాస్తా ప్రస్తుతమున్న నగరాల్లోనే పరిమిత ప్రాంతాల అభివృద్ధిగా రూపాంతరం చెందింది.ప్రతి భారతీయుడి అకౌంట్‌లో 15 లక్షల రూపాయలు వేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. దీనిపైన బిజెపి నాయకులు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేశారు. చత్తీస్‌గఢ్‌లోని కంకర్ ఎన్నికల ర్యాలీలో రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ హామీని తిరస్కరించారు. ఈ ఎన్నికల్లో గెలవలేమనే భయంతో మోడీ ఈ హామీ ఇచ్చినట్టు మరో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు.'ఇప్పుడు మనం నవ్వుకుని వెళ్ళిపోవాల్సిందే' అని గడ్కరీ అనడం గమనార్హం. ప్రతి భారతీయుడి అకౌంట్‌లో 15 లక్షల రూపాయలు వేస్తామని మోడీ, అమిత్ షా ఇచ్చిన హామీ కేవలం హామీ గానే మిగిలిపోయింది. ప్రజలు దీన్ని నిజమైన హామీగా నమ్మి బ్యాంకుల కెళ్ళి అకౌంట్లు తెరిచారు. మోడీ హామీలిచ్చి మరిచిపోయిన విఫలమైన పథకాలు ఎలా వెంటాడుతున్నాయో చూడండి. 1.ముంబయి అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టును 2014లో ఆర్భాటంగా ప్రకటించారు. దానికి 2017 సెప్టెంబర్ 14వ తేదీన భూమి పూజ చేసి, 2022 ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రకటించారు. తాజా నివేదిక ప్రకారం వాపి సబర్మతి సెక్షన్‌ను 2027లోగా పూర్తి చేయాలని పెట్టుకున్నారు. అలా చూసినా ఇది 13 సంవత్సరాల ఆలస్యం. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టు వ్యయం 108 లక్షల కోట్ల నుంచి రెండు లక్షల కోట్ల రూపాయలకుబీ అంటే రెట్టింపైంది. 2. రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు చేస్తానని మోడీ 2017లో మరొక హామీ ఇచ్చారు. ఆరేళ్ళ తరువాత దీని గురించి మాట్లాడే వాళ్ళే లేరు. 3. 'బిజెపి అధికారంలోకి వస్తే ఏటా కోటి ఉద్యోగాలిస్తాను' అని మోడీ ఎన్నికల ర్యాలీలో హామీ ఇచ్చారు. ఇదే సభలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ మోడీ తీవ్రవాదాన్ని తుడిచి పెట్టేశారన్నారు.తొమ్మిదేళ్ళు అధికారంలో ఉన్న తరువాత గమనిస్తే పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. రోజూ తీవ్రవాద వార్తలు వస్తూనే ఉన్నాయి. 4. మోడీ ఎర్రకోట పైనుంచి 2018లో మాట్లాడుతూ '2022 చివరి నాటికి ఒక భారతీయుణ్ణి అంతరిక్షంలోకి పంపుతాం' అని ఘనంగా ప్రకటించారు. మోడీ మాటను పత్రికలు పతాక శీర్షికన పెట్టి మురిసిపోయాయి. అప్పుడే 2024 వచ్చేసింది కానీ, ఏ ఒక్క భారతీయుణ్ణి అంతరిక్షంలోకి పంపిన దాఖలాలు లేవు. 5. దేశంలో ఉన్న గ్రామాలన్నిటికీ విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని మోడీ 2018 ఏప్రిల్‌లో ప్రకటించారు. కానీ 31 మిలియన్ల గృహాలు ఇంకా చీకట్లోనే మగ్గుతున్నాయి. మోడీ ప్రకటనకు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేయలేదని 'ఇండియా టుడే' రాసింది. గ్రామీణుల ఉపాధి పథకాన్ని ఆధార్‌తో ముడిపెట్టడం వల్ల వారు చాలా నష్టపోయారు. రిజిస్టర్ చేసుకున్న పేదల్లో 34.8% మంది, పని చేస్తున్న పేదలు 12% మంది పనులు పోగొట్టుకున్నారు. సిబ్‌టెక్ ఇండియా ప్రకారం 2022 ఏప్రిల్ నుంచి 7.6 కోట్ల మంది జాబ్ కార్డుదారుల పేర్లను తొలగించారు. మోడీ హామీ ఫలితం ఇది. ఆధార్ సమర్పించనందుకు ప్రధాని కిసాన్‌లో రెండు నుంచి నాలుగు లక్షల మంది లబ్ధిదారులు నష్టపోయారు.'నల్‌సే జల్' అనే ఇంటింటికీ కొళాయి నీళ్ళు అనే మోడీ ప్రచార పథకంలో 2022లో గుర్తించిన 13 వేల గ్రామాలకు గాను, కేవలం 5 వేల 298 గ్రామాల్లో మాత్రమే అమలు జరిగింది. కేవలం 62% ఇళ్ళకు మాత్రమే నీటి కొళాయి కనెక్షన్ లభించింది. ఉజ్వల యోజన అనేది మోడీ హామీ పథకాల్లో బాగా విజయవంతమైంది. ఈ పథకం ప్రకారం ఒక సిలిండర్‌కు రెండు వందల రూపాయల సబ్సిడీతో 2022 23లో ఇచ్చిన వాటి గురించి సమాచార హక్కు చట్టం కింద అడిగితే 9 కోట్ల 58 లక్షల మంది ఈ పథకం కిందకు వస్తే, కేవలం కోటి 51 లక్షల మందికి మాత్రమే ఒక సిలిండర్ లభించింది.కోటి 80 లక్షల మందికి ఒక్క సిలిండరు కూడా లభించలేదు. సిలిండర్ ధర భారీగా పెరగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు సమాధానంగా మధ్యప్రదేశ్‌లో 13 వేల మంది ఒక్క సిలిండర్ కూడా తీసుకోలేదు. మోడీ ప్రచారానికి ఉపయోగపడే మరో భారీ పథకం ఆయుష్ భారత్. మోసపూరితంగా డబ్బు బదలాయింపు జరగడం, పేర్లు సరిపోకపోవడం, నకిలీ గుర్తింపు కార్డులు తయారు కావడం, వాస్తవానికి దూరంగా ఉండే పుట్టిన తేదీలు, కుటుంబ సభ్యుల సంఖ్య వంటి మోసపూరితమైన పద్ధతులతో ఈ పథకం సాగింది.మరణించిన రోగులకు కూడా పెద్ద మొత్తంలో డబ్బును బదలాయించినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ బైటపెట్టింది. ఇలాంటి అక్రమాలు బైటపడడంతో ఇందుకు కారణమైన అధికారులపైన చర్యతీసుకోవాలని జాతీయ ఆడిటర్ ఆదేశాలు జారీచేశారు. స్కిల్ ఇండియాను 2015లో ప్రారంభించినప్పుడు యువతలో ఆశలు రేకెత్తాయి. ఈ పథకంలో కోర్సులను తప్పుగా ఎంపిక చేసుకుని, కాలం చెల్లిన సాంకేతికతతో మోసపూరితంగా నివేదించారు. తగిన సదుపాయాలు లేని సంస్థలు యువతకు శిక్షణనిచ్చాయి. ప్రధాని గ్రామసడక్ యోజన, సౌరశక్తి కార్యక్రమం కూడా ఇలాంటివే. పేదల ఇళ్ళపైన సౌరశక్తి ప్యానెళ్ళను ఏర్పాటు చేస్తామని మోడీ ప్రకటించారు. వీటన్నిటినీ మరిచిపోవడానికి ఎంత కాలం పడుతుంది?

# కార్మికుల్లో చిగురిస్తున్న ఆశలు

హైదరాబాద్,కార్మికుల్లో చిగురిస్తున్న ఆశలు ఏన్నో ఏళ్లుగా మూసివేసి ఉన్న నిజాం షుగర్స్ చక్కెర కర్మాగారం పునరుద్ధరించే దిశగా.. ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. చక్కెర పరిశ్రమ తెరుచుకుంటుందనడంతో.. రైతులు, కార్మికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తిరిగి పరిశ్రమ తెరుచుకుంటే బోధన్ ప్రాంతం పూర్వవైభవం సంతరించుకోవడంతో పాటు.. ప్రత్యేక్షంగా పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి కలుగుతుంది. మూతపడిన నిజాం చక్కెర పరిశ్రమను తెరిపించేందుకు ప్రభుత్వం ప్రయత్నం సాగిస్తుంది. కర్మాగారం తిరిగి తెరిపించేందుకు అవసరమైన సిఫార్సుల కోసం.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కమిటీ వేసింది. ఈ అంశంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించింది. రెండు నెలల్లోగా ఈ కమిటీ నివేదిక ఇవ్వనుంది. నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని ప్రధాన కర్మాగారంతోపాటు.. జగిత్యాల జిల్లా ముత్యంపేట, మెదక్ జిల్లా మొంబోజీపేట్‌లోని అనుబంధ కర్మాగారాలు ఏళ్లుగా మూసి ఉన్నాయి. పది మంది సభ్యులు గల కమిటీకి ఛైర్మన్‌గా ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సహఛైర్మన్‌గా వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యవహరించనున్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ సిఫార్సుల కమిటీ సభ్యులుగా ఉన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులైన ఆర్థిక, పరిశ్రమలు, వ్యవసాయ, సహకారశాఖల ముఖ్యకార్యదర్శుతోపాటు నిజాం షుగర్స్ లిమిటెడ్ ఎండీలు కమిటీ సభ్యులుగా ఉన్నారు. సిఫార్సుల కమిటీ తన కార్యాచరణను ఫిబ్రవరి మొదటివారంలో ప్రారంభించనుంది. తొలుత హైదరాబాద్‌లో భేటీకానుంది. సమావేశంలో పరిశ్రమలు గతంలో కొనసాగిన తీరుతెన్నులు.. మూతపడేందుకు దారితీసిన పరిస్థితులపై చర్చించనున్నారు. బ్యాంకుల మార్టిగేజ్, యంత్ర పరికరాలు వినియోగ సామర్థ్యాల అంశాలు కీలకంగా చర్చించే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. చక్కెర పరిశ్రమ పూర్వం ప్రభుత్వం అధీనంలో కొనసాగింది. ఆ తర్వాత 51శాతం ప్రైవేటు భాగస్వామ్యం చేతుల్లోకి వెల్లడంతో.. నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్‌గా మారింది.



చాలాకాలంపాటు నిర్వహణ సమస్యలు ఎదుర్కొంటూ క్రమంగా ఉత్పత్తి తగ్గిపోయి 2015లో మూతపడింది. తిరిగి తెరిపించే విషయంలో కార్మికులు , రైతులు అనేక ఉద్యమాలు చేస్తూ వచ్చారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ.. మూతపడ్డ చక్కెర కర్మాగారాలు తిరిగి తెరిపించే ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ ముఖ్యమంత్రి.. నిజాం చక్కెర కర్మాగారాలు తిరిగి తెరిపించే విషయంలో.. హామీ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. తన పాదయాత్ర సమయంలోనూ రైతులతో మాట్లాడినట్లు తెలిపారు. త్వరలోనే ఈ అంశంపై సిఫార్సుల కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తెప్పించుకొని ముందడుగు వేస్తామన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సిఫార్సుల కమిటీ ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది. తిరిగి తెరిపించే క్రమంలో 51 శాతంగా ఉన్న భాగస్వామి సుముఖంగా ఉంటే సంయుక్తంగా.. లేకుంటే ప్రభుత్వపరంగా నిర్వహించే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. చక్కెర కర్మాగారాలు తిరిగి తెరిపించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయడం పట్ల రైతులు, కార్మికుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. అదే జరిగితే పరిశ్రమలకు పూర్వ వైభవం వస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల ముందు నిరుద్యోగలుకు టోపీ

అమరావతి,ఎన్నికల ముందు డిస్సీ వంటి ఉద్యోగాల కల్పనపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వస్తున్నాయి,. ఇదంతా జగన్ ఎన్నికల ఎత్తుగడగా విమర్శలు చేస్తున్నారు. తాము అధికారంలోకి రాకమునుపు, చంద్రబాబు ఏలుబడిలో రాష్ట్రం ఉన్నప్పుడు– ఉద్యోగ, నిరుద్యోగ బృందాల ఆకట్టుకునేలా జగన్ ప్రకటన చేశారు రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా, వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చీ రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామిలు గుప్పించారు. కానీ, పీఠం ఎక్కాక ఆ విషయం పూర్తిగా మర్చిపోయారు. ఎన్నికల ఢంకా మోగనున్న నేపథ్యంలో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఎంపిక ప్రక్రియను ప్రకటించింది. మొత్తం 6,100 పోస్టులను భర్తీ చేస్తామని, దశల వారీగా టెట్, ఆ తదుపరి డీఎస్సీ నిర్వహిస్తామని, ఒకట్రెండు రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువరిస్తామని తెలిపింది. ఎన్నేళ్లుగానో ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈ వార్త గొప్ప ఉత్సాహాన్ని కలిగించాలి. కానీ, అందుకు బదులు భారీ ఆశల మీద నీళ్లు కుమ్మరించిన నిరాశా భావన వారిని ఆవరించింది. అభ్యర్థుల ఆశలకు తగ్గట్టుగా కాక అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా, తూతూమంత్రంగా ఈ ప్రకటన ఉండటమే అందుకు కారణం.ఏదో ఒక విధంగా నిరుద్యోగులను మభ్యపెట్టటమే జగన్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. అదే సమయంలో 2025 జూన్ నుంచి అంతర్జాతీయ స్థాయి బోధన అందిస్తున్నామంటూ ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) ప్రతినిధులతో ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ విద్యారంగంలోకి ప్రయివేటును చొప్పించటమే అవుతుంది. ఇప్పటికే బైజూస్‌తో ఒప్పందం ఉండనే ఉంది. ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులను కుదించటం, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి కార్పొరేట్లను చొప్పించటం ఆందోళన కలిగించే అంశం. వివిధ వృత్తివిద్యల్లో శిక్షణ పొందిన వారు, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారూ అందుకు తగిన ఉద్యోగాల్లో చేరి, స్థిరపడాలనుకోవడం సహజం. కానీ, అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే అప్పట్లో గొప్పగా చెప్పారు. ఏడాది కాలం గడిచినా అందులో నాలుగో వంతు అయినా అమల్లోకి రాలేదు. ఒకపక్క పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నప్పుడు చేయాల్సింది చేయకుండా తాము చేసిందే గొప్పన్నట్టు టాం టాం వేసుకోవడం అర్థరహితం, మోసపూరిత అని నిరుద్యోగులు విమర్శలు చేస్తున్నారు. పాఠశాల విద్యలో పెను మార్పులు తెస్తున్నామంటూ హడావిడి చేయటం నిత్యకృత్యంగా పెట్టుకున్నారు. విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు హంగులూ అలంకరణ ? ఇత్యాది అంశాలపై ప్రచారార్భాటం చేశారు. బోధనకు అవసరమైన పోస్టుల భర్తీని మాత్రం సంపూర్ణంగా విస్మరించారు. దీంతో, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఐదారు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థులకు మరో ఐదేళ్ల వయసు మీరింది. ప్రభుత్వ ఉద్యోగం పొందగలమన్న ఆత్మవిశ్వాసం వారిలో రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఈ దశలో ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి, కంటితుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించటం నిరుద్యోగులను మోసగించటమే! పైగా చంద్రబాబు హయాంలో మొదలు పెట్టిన అరకొర జీతపు రెండేళ్ల అప్రెంటిస్ పద్ధతిని మళ్లీ తీసుకురావడం మరీ అన్యాయం. ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల పోరాటంతో 2010లో రద్దు చేయబడ్డ ఆ విధానాన్ని మళ్లీ అమలు చేయబూనటం ఘోరం. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పిన మోడీ, ప్రతి ఏటా జనవరిలో జాబ్ కేలండరు అని ఊరించిన జగనూ మాట మీద నిలబడలేక పోయారు.

# ఒంటరి పోరు దిశగా బిజెపి అడుగులు

అమరావతి,ఎపిలో ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకుంటారన్నది తెలియడం లేదు. కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే పొడిచాయి. బిజెపి ఎవరితో ఉంటుందో తెలియదు. జనసేన తమతోనే అంటున్నా..అలాంటి ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ తప్పేలా లేదు. కాంగ్రెస్, వైకాపా, బిజెపి, టిడిపి కూటమిలు పోటీ పడబోతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతోందనే అనిపిస్తోంది. జనసేన, టీడీపీతో కలిసి పోటీ చేయాలని ఆ పార్టీ నాయకులతోపాటు బీజేపీలోని ముఖ్య నాయకులు భావించారు. కానీ, ఇందుకు కేంద్ర అధినాయకత్వం సుముఖత వ్యక్తం చేయడం లేదు. గడిచిన కొన్నాళ్ల నుంచి ఏపీలో పొత్తులతోనే బీజేపీ రాజకీయాలను నెరుపుతోంది. మిగిలిన రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కనీస స్థాయిలో పార్టీ పుంజుకోవడం లేదు. దీనికి కారణం పొత్తులేనని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పొత్తు ఉన్నప్పుడు ఒకటి, రెండు స్థానాల్లో విజయం సాధించడం.. లేకపోతే కనీస స్థాయిలో ఓట్లు, సీట్లు సాధించలేని పరిస్థితిలో పార్టీ ఉండడం పట్ల అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రధాన పార్టీలు నుంచి కీలమైన వ్యక్తులను పార్టీలోకి తీసుకురావడంతోపాటు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేయడం ఉత్తమమమని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు సీట్లు రాకపోయినా పార్టీ కేడర్‌కు రాష్ట్రంలో ఎదిగే ప్రయత్నాన్ని బీజేపీ చేస్తోందన్న భావనతో క్షేత్రస్థాయిలో గట్టిగా పని చేసేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పుడు బీజేపీ చర్యలను ముమ్మరం చేసినట్టు చెబుతున్నారు. ఇకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంట్ స్థానాలు పరిధిలో బీజేపీ పార్టీ కార్యాలయాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. రానున్న ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే ఉద్ధేశంతో బీజేపీ అధిష్టానం ఉండడంతోనే ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. టీడీపీ, జనసేనతో పొత్తు ఉంటుందని బీజేపీలో కొంత మంది నేతలు బలంగా విశ్వసిస్తూ వచ్చారు. బీజేపీ అధినాయకత్వం ఆదేశాలతో పార్లమెంట్ స్థానాలు పరిధిలో కార్యాలయాలు ఏర్పాటుకు ఆదేశాలు రావడం, మరో పక్క జనసేన, టీడీపీ అభ్యర్థుల ప్రకటనకు సిద్ధమవుతుండడంతో పొత్తు లేనట్టేనన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పొత్తు ఉంటటుందని ఆశించిన బీజేపీలోని కొందరు ముఖ్య నేతలు ఏం చేయబోతున్నారన్న చర్చ నడుస్తోంది. పార్టీ అభ్యర్థులను కొద్దిరోజుల్లో ప్రకటించే అవకాశముందని చెబుతున్నారు. ఇప్పటికే కీలక అభ్యర్థులను పోటీలో దింపేందుకు అనుగుణంగా ఆ పార్టీ దృష్టి సారించింది. ప్రధాన పార్టీలు నుంచి బీజేపీలోకి వచ్చే వారిపైనా నాయకులు దృష్టి సారించారు. ఇతర పార్టీల్లోని ముఖ్య నాయకులను ఆహ్వానించడం ద్వారా స్థానికంగా కొంత బలోపేతం కావచ్చని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, విశాఖలోని ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు వంటి వారంతా ఉమ్మడిగా పోటీ ఉంటుందని బలంగా విశ్వసించారు. కానీ, బీజేపీ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాలు దానికి వ్యతిరేకంగా ఉండడంతో వీరి ఆలోచన ఎలా ఉండబోతుందన్న దానిపైనా ఆసక్తి నెలకొంది.

# హైదరాబాద్ లో జార్ఖండ్ ఎమ్మెల్యేలుచే జారకుండా కాంగ్రెస్ ఏర్పాట్లు ..



హైదరాబాద్ : జార్ఖండ్ కొత్త ముఖ్యమంత్రిగా చంపై సోరెన్ బాధ్యతలు స్వీకరించారు ఆయన ఈ నెల అయిదో తేదిన అక్కడ అసెంబ్లీలో బల పరీక్షను ఎదుర్కొనున్నారు.. ఈ నేపథ్యంలో ఎంఎం , కాంగ్రెస్ కు చెందిన 43 మంది ఎమ్మెల్యేలతో చంపై క్యాంప్ రాజకీయాలకు తెరతీశారు.. అధికార జెఎంఎం కూటమిలో కాంగ్రెస్ కూడా ఉండటంతో ఎమ్మెల్యేలను హైదరాబాద్ క తరలించారు.. ఎమ్మెల్యేలు బేగంపేట్ ఎయిర్ పోర్టులో దిగారు. రెండు ప్రత్యేక విమానాల్లో బేగంపేట్ కు చేరుకున్నారు. జార?ండ్ ఎమ్మెల్యేలు వీరికి తెలంగాణ కాంగ్రెస్ నేతలు, మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపదాస్ మున్షీ స్వాగతం పలికారు. అనంతరం జార?ండ్ ఎమ్మెల్యేలను బేంగపేట్ నుంచి శామీర్ పేట్ లోని రిసార్ట్స్ కు తరలించారు. శామీర్ పేట్ లోని లియోనియో హెూటల్, గచ్చిబౌలిలోని ఎల్లా హెూటల్లో జార?ండ్ ఎమ్మెల్యేలకు వసతి ఏర్పాటు చేశారు. కాగా, ఇక్కడకు వచ్చిన ఎమ్మెల్యేలు చేజారకుండా కాంగ్రెస్ పార్టీ భాద్యతలు తీసుకుంది. ఈ క్యాంప్ కు మంత్రి పొన్నం ప్రభాకర్, సంపత్ కుమార్ లకు కోఆర్డినేషన్ బాధ్యతలు అప్పగించారు. మరోవైపు సిఎం గా ఉన్న హేమంత్ సోరెన్ ను ఈడీ అరెస్ట్ చేయండంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.. ఈ నేపథ్యంలో అధికార జేఎంఎం కూటమి శాసనసభా పక్ష నేత చంపై సోరేన్ జార?ండ్ కొత్త ముఖ్యమంత్రి గా శుక్రవారం (ఫిబ్రవరి 2) ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలోని రాజభవన్ లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ చంపైతో ప్రమాణం చేయించారు. చంపైతోపాటు పలువురు ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మరోవైపు కొత్త ప్రభుత్వం బలనిరూపణకు 10 రోజుల గడువు ఇచ్చారు గవర్నర్ రాధాకృష్ణన్.. అప్పటివరకు ఎమ్మెల్యేలు హైదరాబాద్ లోనే బస చేయనున్నారు. కాగా 81 మంది సభ్యులున్న జార?ండ్ అసెంబ్లీలో కాంగ్రెస్,జెఎంఎం బలం 48 గా ఉ ంది.. బిజెపికి 33 సభ్యులున్నారు%ూ% చంపై ప్రభుత్వ బలపరీక్షలో నెగ్గాలంటే 42 మంది సభ్యుల బలం అవసరం%ూ%దీంతో ఎమ్మెల్యేలు ఏ ఒక్కరూ చేజారకుండా కాంగ్రెస్ చూస్తున్నది..

# బిఆర్‌ఎస్‌ను వీడేదే లేదు...

నాగర్‌కర్నూల్ : తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు రెండు రోజులుగా జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, బిఆర్‌ఎస్‌ను వీడేదే లేదని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్‌లోని పార్టీ జిల్లా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెండు రోజులుగా కొందరు పని గట్టుకుని తాను మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేసి ఆ పార్టీలో చేరుతున్నట్లు తప్పుడు ప్రచారం దుయ్యబట్టారు. ఇవి వదంతులు మాత్రమేనని, తాను ఇప్పటివరకు ఏ పార్టీని కూడా సంప్రదించాలని. కొన్ని పార్టీలు తనను మహబూబ్‌నగర్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానాల నుంచి పోటీ చేయమని కోరిన మాట వాస్తవమని, తమ పార్టీ బిఆర్‌ఎస్ కూడా ఈ స్థానాల నుంచి పోటీ చేయమని తన వద్దకు ప్రస్తావన తెచ్చిందని అన్నారు. అయినా తాను ఏ నిర్ణయం తీసుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయినంత మాత్రాన నెల రోజుల్లో తాను వేరే పార్టీ మారాల్సిన అవసరం ఉంది.తన దైవం, తన తండ్రి సమానమైన నాయకుడు సర్వం కెసిఆర్ అని అన్నారు. తాను పార్టీ వీడేది ఉన్నా.. ఎంపీగా నిలబడాలని భావించినా నేరుగా పార్టీ అధినేతతో మాట్లాడి, నియోజకవర్గ కార్యకర్తలతో చర్చించిన తరువాతే నిర్ణయం తీసుకుంటాను తప్ప అల్లాటప్పాగా నిర్ణయాలు తీసుకోనని అన్నారు. తనను అప్రతిష్టపాలు చేయడానికే ఫలానా పార్టీకి ఫండ్ ఇస్తున్నానని ప్రచారం,



తాను ప్రజాసేవ కోసం రాజకీయాలకు వచ్చిన వాడనని, నియోజకవర్గంలో మరో రెండు పాఠశాలలు, పేద ఆడపిల్లల పెళ్లిళ్లు చేస్తానే తప్ప పేద పిల్లల చదువులు, వైద్యం, సామాజిక సేవకోసం ముందుంటానే తప్ప పార్టీలకు నిధులు ఇవ్వడానికి తాను ఎప్పుడూ ముందుకు రానన్నారు. తాను ఫలానా పార్టీ నాయకులను కలిసినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్, నాగం శశిధర్ రెడ్డి ఉన్నారు.

# మోడీ ప్రజాస్వామ్యాన్ని అంతమొందించి..

హైదరాబాద్ : మోడీ ప్రజాస్వామ్యాన్ని అంతమొందించి, ఏకస్వామ్య ఫాసిస్టు, నియంతృత్వ వ్యవస్థను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. అధ్యక్ష తరహా పరిపాలన దిశగానే ఒకే దేశం ఒకే ఎన్నిక అనే నినాదాన్ని తెరపైకి తీసుకువస్తున్నారనే కొందరు సందేహిస్తున్నారని చెప్పారు. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారతదేశాన్ని బిజెపి ప్రభుత్వం నుండి విముక్తి కల్పించడమే లక్ష్యమని ప్రకటించారు. మరోసారి మోడీ అధికారంలోకి వస్తే దేశం, దేశ భవిష్యత్తు ఏమవుతుందో అనే ఆందోళన నెలకొన్నదని, అందుకే ఇండియా కూటమిలో సిపిఐ భాగస్వామిగా ఉన్నదన్నారు. భారతదేశాన్ని రక్షించేందుకు 'దేశ్ బచావో.. బిజెపి హఠావో..' ఇండియా కూటమి నినాదం ఇచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగానికి అనుగుణంగా లౌకిక, ప్రజాస్వామ్య విలువలతో పని చేసే పార్టీలు గెలవాలని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే సిపిఐ జాతీయ సమితి సమావేశాలు శుక్రవారం హైదరాబాద్ సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. సమావేశాలకు రామకృష్ణ పాండా, కూనంనేని సాంబశివరావు, నిషా సిద్ధూలు అధ్యక్ష వర్గంగా వ్యవహరిస్తున్నారు. జాతీయ సమితి సమావేశాల్లో డి.రాజా ప్రారంభోపన్యాసం చేస్తూ భారతదేశం ప్రజస్వామిక దేశంగా ఉంటుందా, లౌకిక, గ్రణతంత్రంగా కొనసాగుతుందా? లేదా ఫాసిస్టు, నియంతృత్వ దేశంగా ఉండబోతుందా? అనే పరిస్థితిని ఎదుర్కొంటున్నామని చెప్పారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో జరిగే జాతీయ సమితి సమావేశాలలో తాజా రాజకీయాలతో పాటు బిజెపిని ఓడించడం, పార్లమెంటు ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలనే అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. బిజెపిని అధికారంలోని నుండి ఎలా తొలగించాలనేదే పెను సవాలు అని, దీనిని లౌకిక, ప్రజాతంత్ర పార్టీలు, శక్తులు ఎదుర్కోవాలని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అణివేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుండి దేశాన్ని విముక్తి చేయాలని, ఇందుకు వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక పార్టీలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కార్పొరేట్ కంపెనీల కోసం పని చేసే సర్కార్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పేదల కోసం ఏమీ ప్రకటించకపోగా, కార్పొరేట్ సంస్థలకు విధించే పన్నులను 32 శాతం నుండి 27 శాతానికి తగ్గించినట్లు ప్రకటించారని డి.రాజా అన్నారు. తద్వారా మోడీ ప్రభుత్వం ఎవరి పక్షపాతినో స్పష్టమైందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్..సబ్ కా వికాస్, సబ్ ప్రయాస్.. అన్నీ సబ్ అంటుందోని, కానీ వాస్తవ పరిస్తితుల్లో ఏం జరుగుతుందో అందరికీ తెలుసునని అన్నారు. యువత, మహిళలు, రైతులు, పేదలపై దృష్టి పెట్టామని కేంద్రం చెబుతుందని,ఈ వర్గాలకు మోడీ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. గతంలో హామీ ఇచ్చినట్లు యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిచ్చారా? రైతులకు ఆదాయం రెట్టింపు చేశారా? మహిళలపై అత్యాచారాలు, దారుణాలను అరికట్టారా? అని నిలదీశారు. మోడీ హయాంలో భారతదేశంలో ప్రపంచంలో ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, మరోసారి మోడీ అధికారంలోకి వస్తే మూడవ అతి పెద్ద ఆర్థిక




వ్యవస్థగా మారుతుందని, ఇది మోడీ గ్యారంటీ అని చెబుతున్నారన్నారు. కాని దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నదన్నారు. పేదలను పట్టించుకోని మోడీ ప్రభుత్వం, పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు దాసోహంగా మారిందని, వారికి మద్దతుగా నిలుస్తోందని, అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతోందని, వారి కోసమే పని చేస్తోందని రాజా మండిపడ్డారు. మోడీ పాలనలో యువత భవిష్యత్ అంధకారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ, పట్టణ నిరుద్యోగ సూచీని చూడాలని, వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే మోడీ ప్రభుత్వం మాత్రం యువతపై దృష్టి సారించామని చెప్పడం విడ్డూరమన్నారు. ఒకవైపు 25 కోట్ల మంది పేదరికం నుండి బైటపడ్డారని చెబుతున్నారని, అంతర్జాతీయ ఆకలి సూచీలో 125 దేశాల మధ్య భారత దేశం 111వ స్థానంలో ఉన్నదని, మోడీ ప్రభుత్వం మాత్రం పేదలపై ఫోకస్ పెట్టామని చెబుతుందన్నారు. మోడీ తన పదేళ్ల కాలంలో కాలంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, హక్కులను అణచివేశారని మండిపడ్డారు. కార్పొరేట్ అనుకూలంగా , కార్పొరేట్ కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని మండిపడ్డారు.

మోడీ రాముడు, గాంధీ రాముడు వేర్వేరు

రాముని పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని, మోడీ చెప్పే రాముడు, గాంధీ చెప్పే రాముడికి తేడా ఉన్నదన్నారు. కాని మోడీ హయాంలో మతతత్వ రాజ్యంగా మారుస్తోందని, రాజ్యాంగాని, అందులోని మౌలిక సిద్ధాంతాలను , ప్రజాస్వామ్యం, లౌకికవ్యవస్థను కాలరాస్తోందని విమర్శించారు. గత పార్లమెంటు సమావేశాలలో ఎంత మంది ఎంపిలను సస్పెండ్ చేశారో అందరికీ తెలుసునని అన్నారు. పార్లమెంటు ప్రజాస్వామ్యం ఉన్నతమైనదని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం పార్లమెంట్ కళ్లలాంటివని, అలాంటి ప్రతిపక్ష సభ్యులను గత పార్లమెంట్ సమావేశంలో సస్పెండ్ చేశారని విమర్శించారు. పార్లమెంటులో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఉంటుందని, పార్లమెంటు పని చేయకపోతే ప్రజాస్వామ్యం మరణిస్తుందని అంబేడ్కర్ ఆనాడే చెప్పాడన్నారు. దేశ స్వాతంత్ర్యం గొప్ప త్యాగాలు చేసిన సిపిఐకి బిజెపి ప్రభుత్వాన్ని కూలదేసే బాధ్యత ఉన్నదన్నారు. భారతదేశ స్వాతంత్రంలో ఎలాంటి పాత్ర లేని బిజెపి ,ఆర్ఎస్ఎస్ కబంధ హస్తాల నుండి దేశాన్ని కమ్యూనిస్టులు విముక్తి చేయాలని రాజా పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ పాలనలో మహిళా సంక్షేమం



ఆదిలాబాద్, ఇందిరమ్మ పాలనలో మహిళా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు ఆత్మ గౌరవంతో బతకాలనేదే మా ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకోబోతున్నామని వివరించారు. త్వరలో రూ. 500 సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ స్కీ అమలు చేస్తామని చెప్పారు. మహిళా సంఘాలకు రూ. 60 కోట్ల బ్యాంక్ లింకేజ్ నిధులు కేటాయించారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు భూములు, ఇండ్లు దక్కాయని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ దర్బార్ హాల్ లో మహిళా సంఘాల సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డితో మహిళల కష్టాలు, విజయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టీ, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ స్కూల్ యూనిఫామ్‌లు కుట్టే ఆర్డర్లు మహిళా సంఘాలకు ఇస్తామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తే బీఆర్ఎస్ నేతలకు కడుపునొప్పి ఎందుకని ప్రశ్నించారు. . అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి నాగోబాను దర్శించుకున్నారు. స్వయం సహాహక సంఘాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ.60కోట్ల విలువైన బాంకు లింకేజీ చెక్కులను సీఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ... మహిళలకు అండగా నిలిచేందుకే ప్రభుత్వం.. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని తెలిపారు. త్వరలోనే ప్రియాంక గాంధీని పిలిచి రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలనేదే తమ ఆకాంక్ష అని చెప్పారు. త్వరలోనే 200 యూనిట్ల వరకు ఉ చిత విద్యుత్ అందిస్తామని అన్నారు. స్కూళ్లు, హాస్టళ్ల విద్యార్థుల యూనిఫామ్ కుట్టుపని స్వయం సహాయక సంఘాలకే ఇచ్చేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అడ్డుకోవాలని కొందరు కుట్ర చేస్తున్నారని... అలాంటి వారు ఊర్లల్లోకి వస్తే తగిన బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ కు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నాగోబా దర్శనానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మెస్రం వంశీయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక దర్బార్ లో పాల్గొన్నారు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు. నాగోబా జాతర నిర్వహణకు ఇప్పటికే నిధులు కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. రూ. 6 కోట్లతో నాగోబా ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం రూ. 5 కోట్లతో నిర్మించిన ఆలయ గోపురానికి ప్రారంభోత్సవం చేశారు. కాగా.. ఇంద్రవెల్లి స్మారక స్థూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఇంద్రవెల్లి అమరుల స్మృతి వనం అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఇంద్రవెల్లి జనసంద్రంగా మారింది. తెలంగాణ పునర్ నిర్మాణ సభకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఆదిలాబాద్ - మంచిర్యాల రూట్‌లో కిలోమీటర్ల మేర వాహనాలు బారులు దీరాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నిధుల విషయంలో దక్షిణాదిపై వివాదం: కాంగ్రెస్ ఎంపీ డీకే సురేశ్

హైదరాబాద్, నిధుల కేటాయింపుల విషయంలో బీజేపీ ప్రభుత్వం దక్షిణాది నివేదికలపై పూర్తి వివక్షదని కాంగ్రెస్ ఎంపీ, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్ సమాచారం. ఇలాంటి సమయంలో దేశాన్ని విడగొట్టి.. దక్షిణాది చిత్రాలకు ప్రత్యేక దేశాన్ని ప్రకటించాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రప్రభుత్వం పన్నులను దక్షిణాది నుంచి ఉత్తరాదికి మళ్లిస్తున్నదని. దక్షిణాదిపై కేంద్రం వివక్షను ఇలాగే కొనసాగిస్తే, దక్షిణాది ప్రదర్శనల ప్రజల కోసం ప్రత్యేక దేశం డిమాండ్‌ను తీసుకొస్తుంది. దక్షిణాది ప్రాంతంపై హిందీ ప్రాంతవాసులు చూపిస్తున్న వివక్ష కారణంగా.. వేరే గతి లేకనే ప్రత్యేక దేశం డిమాండ్ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ మేరకు గురువారం కేంద్రం మధ్యంతర బడ్జెట్ ప్రకటించిన సందర్భంగా సురేశ్ లోక్‌సభలో మాట్లాడారు. 'గ్రాంట్ల వివక్షను సరిచేయకపోతే ప్రత్యేక దేశం ఇవ్వండి. గ్రాంట్లలో వివక్ష ఇలాగే కొనసాగితే దక్షిణ భారతీయులు ప్రత్యేక దేశం కోసం గళం విప్పడం అనివార్యమవుతుంది. కేంద్ర నిధుల్లో మా వాటా మాకు అందడం లేదు. మా డబ్బును ఉత్తర భారతానికి ఇస్తున్నారు. దక్షిణాది చిత్రాలకు అన్ని విషయాల్లోనూ కేంద్రం అన్యాయం చేస్తోంది. హిందీ వాళ్లు మాపై పెత్తనం చేస్తున్నారు' అని ఆయన ధ్వజమెత్తారు.

ఇటలీకి వెళ్లిపోవచ్చు

కాంగ్రెస్ ఎంపీ సురేశ్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. దేశాన్ని మళ్లీ విభజించడానికి కాంగ్రెస్ భయంకరమైన పన్నాగాన్ని పన్నుతున్నదని ధ్వజమెత్తింది. 'దేశప్రజలు తిరస్కరించడంతో కాంగ్రెస్ వేర్పాటువాదానికి మళ్లీ బీజం వేస్తోంది. నెహ్రూ వారసత్వాన్ని కొనసాగిస్తూ.. కాంగ్రెస్ సురేశ్ ప్రత్యేక దేశం డిమాండ్‌ను తెరమీదకు తీసుకొచ్చారు. ఒకవేళ కాంగ్రెస్ నేతలకు దేశంలో ఉండాలని లేకపోతే, వాళ్ల మాతృదేశం ఇటలీకి వెళ్లిపోవచ్చు' అని ఎక్స్' వేదికగా భగ్గుమన్నది. సురేశ్ వ్యాఖ్యలపై ఎథిక్స్ కమిటీ విచారణ చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. దేశ విభజనపై ఎంపీ సురేశ్ చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ఖండించారు. ఇది రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నీరుగార్చడమేనని. సురేశ్‌పై పార్లమెంటరీ యాక్షన్ కమిటీ చర్యలు తీసుకుంటోంది. తామందరం దక్షిణ భారతదేశం నుంచి వచ్చిన వాళ్లమేనని ఈ సందర్భంగా జోషి గుర్తు చేశారు. తాము దేశాన్ని విభజించాలని అనుకోవడం లేదని.. దక్షిణ, ఉత్తరం మొత్తం ఒకటిగా ఉండాలని కోరుకుంటున్నట్లు భారతదేశం తెలిపింది. సురేశ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ స్పందించారు.. యావత్తు జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎవరు వ్యాఖ్యానించినా సహించబోం

దేశ విభజనపై డీకే సురేశ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే



తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు తాము ఎంతమాత్రం సహించలేదని తేల్చి చెప్పారు. 'దేశాన్ని విడగొట్టాలంటూ మా పార్టీ నేతలే కాదు ఏ పార్టీవాళ్లు వ్యాఖ్యానించినా మేం ఎంత మాత్రం సహించబోం. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ మనమంతా ఒకటే. మనదంతా ఒకే దేశం. ఎప్పుడూ అలాగే ఉంటాం' అని చెప్పారు. భారతీయుడినైనందుకు తాను గర్వపడుతున్నానన్నారు. పార్లమెంట్‌లో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని సురేశ్‌కు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ హితవు పలికారు. సురేశ్ విభజన వ్యాఖ్యలపై శుక్రవారం పార్లమెంట్ దద్దరిల్లింది. కాంగ్రెస్ ఎంపీపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శు క్రవారం సురేశ్ తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. నిధుల కేటాయింపుల విషయంలో బీజేపీ సర్కారు దక్షిణాది ఫలితాలపై వివక్ష చూపిస్తున్నదన్న ప్రజల దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో తాను ఈ వ్యాఖ్యలు చేసినట్టు పేర్కొన్నారు.

## రామమందిరానికి వ్యతిరేకంగా నిరసన

కోజికోడ్,అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవ వేడుకకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన ఒక విద్యార్థిపై కేరళలోని కోజికోడ్ ఎన్ఐటి ఏడాది పాటు నిషేధం విధించింది. ఈ విద్యాసంస్థలో బిటెక్ నాలుగో ఏడాది విద్యార్థి వైశాఖ్ ప్రేమ్ కుమార్ గత నెల 22న రామమందిరం ప్రారంభోత్సవానికి వ్యతిరేకంగా ప్లకార్డుతో నిరసన తెలిపాడు. 'ఇండియా అంటే రామరాజ్యం కాదు' అని ప్లకార్డుపై రాసి ఉంది. ఇలా నిరసన వ్యక్తం చేసినందుకు కొంతమంది విద్యార్థులు ఇప్పటికే ప్రేమ్‌కుమార్‌పై దాడికి కూడా పాల్పడ్డారు. ప్రేమ్‌కుమార్ చర్య క్యాంపస్‌లో అశాంతికి కారణమయిందని, క్యాంప్ గౌరవాన్ని తగ్గించడానికి ప్రయత్నించాడని ఆరోపిస్తూ, ఏడాది పాటు సస్పెండ్ చేస్తూ డీన్ ఉత్తర్వులు జారీ చేశారు. హాస్టల్‌తో సహా క్యాంపస్ ప్రాంగణంలోకి ఏడాది పాటు ప్రవేశించకుండా నిషేధం విధించారు.

# బిజెపికి ఇదే చివరి బడ్జెట్



కోల్‌కతా,లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ భాజపా సర్కార్ అంతిమ బడ్జెట్ గా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. తమ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను కేంద్రం నిలిపివేసిందని ఆరోపిస్తూ కోల్‌కతాలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో దీదీ పాల్గొన్నారు. వివిధ సామాజిక సంక్షేమ పథకాల కోసం కేంద్రం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2011లో తమ ప్రభుత్వం తొలిసారి అధికారం చేపట్టినప్పటినుంచి.. కేంద్రం నిధులు ఎలా వినియోగించిందన్న పత్రాలను సమర్పించామని మమత చెప్పారు. 'మేం అధికారంలోకి రాకముందు.. వామపక్ష ప్రభుత్వ పాలనలో జరిగిన దానికి మేం ఎందుకు బాధ్యత వహించాలి?' అని ఆమె ప్రశ్నించారు. అంతకుముందు డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన దీదీ.. తన పార్టీ నేతలతో కలిసి మైదాన్ ప్రాంతంలో నిరసన కొనసాగించారు. ఇదిలావుంటే పశ్చిమబెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేస్తామంటూ ప్రకటించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తాజాగా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే స్థానాలపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. 300 సీట్లలో కనీసం 40 స్థానాలు కూడా గెలుస్తారో లేదో కూడా అనుమానమేనంటూ వ్యాఖ్యానించారు.

బెంగాల్‌లోని ముర్షీదాబాద్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో మమత ఈ వ్యాఖ్యలు చేశారు. 300 సీట్లలో పోటీ చేయమని కాంగ్రెస్‌కు చెప్పా. వాళ్లు వినలేదు. ఇప్పుడు ముస్లిం ఓటర్ల కోసం రాష్ట్రానికి (బెంగాల్) రెక్కలు కట్టుకుని వచ్చారు. 300 సీట్లలో కాంగ్రెస్ పోటీ చేస్తే కనీసం 40 స్థానాలైనా గెలుచుకుంటుందో లేదో అనుమానమే. ఇక్కడ రెండు సీట్లు (లోక్‌సభ) ఇస్తామని ఆఫర్ చేశాను. కానీ వాళ్లు మరిన్ని కావాలని అడిగారు. అప్పుడు ఒకే మాట చెప్పాను. 42 సీట్లలో పోటీ చేయమని అన్నాను. తోసిపుచ్చారు. అప్పట్నించి వాళ్లతో మాటలు జరిపిందే లేదు' అని మమత తెలిపారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర' కోసం పశ్చిమబెంగాల్‌లోకి కాంగ్రెస్ అడుగుపెట్టినా 'ఇండియా' కూటమి భాగస్వామిగా తనకు కనీస సమచారం ఇవ్వలేదని, ప్రభుత్వ యంత్రాంగం నుంచే తనకు ఆ విషయం తెలిసిన మమత చెప్పారు. ర్యాలీ సజావుగా సాగేలా చూడాలని డెరిక్ ఒబ్రెయిన్‌ను కోరారని, అలాంటప్పుడు బెంగాల్ రావాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో బీజేపీని గెలవాలని కాంగ్రెస్‌కు మమతా బెనర్జీ సవాలు విసిరారు. చేతనైతే గతంలో కోల్పోయిన వారణాసి నియోజకవర్గంలో బీజేపీని ఓడించాలన్నారు. 'మణిపూర్ మంటల్లో తగులబడుతున్నప్పుడు మీరెక్కడున్నారు? మేము ఒక టీమ్‌ను పంపాం. అక్కడ మహిళను వివస్త్రగా నడిపించారు. 200 చర్చిలు తగులబెట్టారు. ఇప్పుడు వాళ్లు టీ దుకాణాల దగ్గర ఫోటోషూట్స్‌లో పాల్గొంటున్నారు. వాళ్లు వలస పక్షులు' అంటూ కాంగ్రెస్‌పై మమత నిప్పులు చెరిగారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com